క్లుప్తంగా

వంట సామగ్రి అందజేత



పామర్రు: మధ్యాహ్న భోజన పథకం అమలుకు అవసరమైన వంటసామగ్రి పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల పరిధిలోని 59 ప్రభుత్వ పాఠశాలలకు వంటసామగ్రిని మంగళవారం అందజేశారు. పామర్రు ఎంఈవో–2 పద్మవాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఏ రమాదేవి, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, ఎంపీటీసీ వెంకటేశ్వరమ్మ, ఎంపీడీవో వై.రామకృష్ణ, కార్యాలయం సూపరింటెండెంట్ ప్రమీళ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహం తనిఖీ

కలిదిండి: కోరుకొల్లు బాలికల బీసీ సాంఘిక సంక్షేమ వసతి గృహాలను మంగళవారం ఎంఈఓ పి.ప్రభాకర్‌రావు ఆకస్మిక తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతుందా లేదా అని ఆరా తీశారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో వార్డెన్ నాగమణి పాల్గొన్నారు.

వరి కోతలు ప్రారంభం

తోట్లవల్లూరు: వరికోతలకు రైతులు శ్రీకారం చుట్టారు. తోట్లవల్లూరుతోపాటు పలు గ్రామాల్లో రైతులు మంగళవారం వరికోతలను ప్రారంభించారు. మండల వ్యాప్తంగా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సుమారు 8 వేల ఎకరాల్లో రైతులు వరి పంటను సాగు చేశారు. ప్రభుత్వం సకాలంలో సాగునీరు విడుదల చేయటం, విత్తనాలు, ఎరువులు అందించటంతో వరిపంట ఏపుగా ఎదిగి ధాన్యపు సిరులతో కళకళలాడుతోంది. పంటకాలం పూర్తి కావటంతో వరికోతలపై అన్నదాతలు దృష్టి సారించారు. వాతావరణం మబ్బులతో ఆందోళన కలిగిస్తున్నప్పటికీ వరికోతలను రైతులు కొనసాగించారు.

రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో ప్రతిభ



గుడివాడ టౌన్: భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో భారత్–కో– జానో అనే అంశంపై గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో తమ విద్యార్థులు కె.మహిత, టి.దుర్గామానసలు తృతీయ బహుమతులు సాధించినట్లు సిద్ధార్థ హైస్కూల్ ప్రిన్సిపాల్ చోడవరపు విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం సిద్ధార్థ డైరెక్టర్ చోడవరపు సుజాత ఆధ్వర్యంలో విజేతలను, క్విజ్ పోటీలకు తర్ఫీదు ఇచ్చిన ఝాన్సీని అభినందించారు.

నేడు బహిరంగ వేలం

మండవల్లి: మండవల్లి శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయ భూమి 12 ఎకరాల 52 సెంట్ల చేపల చెరువులో చేపల పెంపకానికి 3 ఏళ్ల కాల పరిమితికి బుధవారం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈవో సింగనపల్లి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు రూ.50 వేలు దరావత్తుతో వేలం పాటలో పాల్గొనవలసినదిగా కోరారు.

బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నేరం

గుడివాడరూరల్: బహిరంగ ప్రాంతాల్లో ధూమపానం చట్టరీత్యా నేరమని టూటౌన్ సీఐ బి.తులసీధర్ పేర్కొన్నారు. స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జాషువా, గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్‌ల పర్యవేక్షణలో టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పబ్లిక్ ప్రాంతాలు, కళాశాలలు, స్కూల్స్ వద్ద బహిరంగంగా ధూమపానం చేసే వారిపై జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఓపెన్ స్మోకింగ్ చేసిన వారిపై సిగరెట్ అండ్ అథర్ టుబాకో ప్రొడక్ట్స్–2003 యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రాంతాల్లో ధూమపానం చేయడం వల్ల చుట్టు పక్కల వారి ఆరోగ్యం కూడా అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందన్నారు. ఇలా చేసే వారిని గుర్తించి జరిమానా విధించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని సీఐ తెలిపారు.

సీఎం జగనన్నతోనే సంక్షేమ రాజ్యం

- ఉత్సాహంగా 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమాలు
- సంక్షేమ బోర్డుల ఆవిష్కరణ

తోట్లవల్లూరు: సంక్షేమరాజ్యం సీఎం జగనన్నతోనే సాధ్యమని, దాని కోసం ఆయన మరో సారి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తోట్లవల్లూరు ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి అన్నారు. మండలంలోని రొయ్యూరులో 'పల్లెకు పోదాం', 'ఏపీకి జగనన్న ఎందుకు కావాలి' కార్యక్రమాలు మంగళవారం సాయంత్రం జరిగాయి. స్థానిక గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఎంపీపీ రాజామణి, సర్పంచ్ నిమ్మగడ్డ ప్రభుదాస్ ఆవిష్కరించారు. అనంతరం పార్టీ స్థూపం వద్ద జెండా ఎగురవేసి, గ్రామస్తులతో సమావేశమయ్యారు. మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, మోర్ల పూర్ణప్రసాద్, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే ప్రోగ్రాం కన్వీనర్ మర్రెడ్డి శేషిరెడ్డి, సీడీసీ డైరెక్టర్ కస్తూరి సాంబశివరావు, మాత్రపు నాగరాజు పాల్గొన్నారు.

గుడివాడరూరల్: మండల పరిధిలోని పర్నాస గ్రామంలో ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమాన్ని మంగళవారం వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులతో ఎంపీపీ గద్దే పుష్పరాణి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, అందజేసిన సంక్షేమ పథకాల గురించి కరపత్రాల రూపంలో వివరించారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ మాట్లాడారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే జగన్‌ను సీఎంగా మరోసారి గెలిపించుకోవాలన్నారు. వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, పర్నాస సర్పంచ్ గొర్ల రాజేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏలేటి ఆంజనేయులు(ఆగస్టీన్), వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

ముదినేపల్లి రూరల్: రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి జగనన్న వల్లే సాధ్యం అని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండలంలోని కొరగుంటపాలెంలో 'ఏపీకి జగన్ ఎందుకు కావాలి'. కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద జరిగిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ పేరే రామకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు అచ్యుత రాంబాబు పాల్గొన్నారు.

పమిడిముక్కల: మండలంలోని కపిలేశ్వరపురం–1 సచివాలయంలో మంగళవారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలి', పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. సర్పంచ్ బుల్లా నాగమణి, ఎంపీటీసీలు ఆరుమళ్ల రమాదేవి, కోఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా పాల్గొన్నారు.



రొయ్యూరులో పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రాజామణి, సర్పంచ్ ప్రభుదాస్

మరీదు రాజ్యలక్ష్మి, కంచర్ల అంకకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావు, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, మండల సచివాలయాల కన్వీనర్ జగన్ పాల్గొన్నారు.

పామర్రు: సంక్షేమపాలన రావాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రి కావాలని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. పామర్రులోని సచివాలయం–4 పరిధిలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' అన్ని కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, కోఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: ప్రజల ముంగిటకే జగనన్న సంక్షేమ ఫలాలను అందించే దిశగానే సుపరిపాలన కొనసాగుతుందని ఎంపీపీ కొడాలి సురేష్, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి అన్నారు. పల్లెకు పోదాం కింద గుడ్లవల్లేరులో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల వలన లబ్ధి పొందిన లబ్ధిదారులకు అవగాహనా సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా డైరెక్టర్ పడమటి సుజాత, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాయన రవి, ఎంపీడీఓ డి.శ్రీనివాస్, తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తానా, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాయన రవి, ఈఓపీఆర్డీ వి.దిలీప్‌కుమార్, సర్పంచి నాగు, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కైకలూరు: స్థానిక సచివాలయం –4లో సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి అధ్వర్యంలో 'ఏపీకి జగన్ ఎందుకు కావాలి'.. కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం జరిగింది. ముందుగా పెద్దమసీదు సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ జెండా, సచివాలయంలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలతో కూడిన బోర్డును ఎంపీపీ అడవి కృష్ణ అవిష్కరించారు. సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, నిమ్మల సాయి, తులశి పూర్ణ, వార్డు సభ్యులు బాబు, కార్యదర్శి శ్రీమన్నారాయణ, పాల్గొన్నారు.

కలిదిండి: మండలంలోని కొండంగిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పథకాల పట్టికను ప్రారంభించి, పార్టీ జెండాను ఎగర వేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి బుక్‌లెట్లతో ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, సర్పంచ్‌లు తిరుమాని జ్యోతి పాల్గొన్నారు.

ఇంగిలిపాకలంలో...

మండవల్లి: మండలంలోని ఇంగిలిపాకలంక సచివాలయం వద్ద మంగళవారం 'ఏపీకి జగన్ ఎందుకు కావాలి'.. కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి సర్పంచ్ ఘంటసాల రత్నకుమారి అధ్యక్షత వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ ముంగర విజయనిర్మల, ఎంపీటీసీ మోరు వెంకటరమణ మాట్లాడుతూ ఇంగిలిపాకలంక సచివాలయ పరిధిలో ప్రజలు రూ.13 కోట్లతో లబ్ధి పొందారన్నారు. పాల్గొన్నారు.

పెదపూడి(మొవ్వ): 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని మంగళవారం పెదపూడి సచివాలయం వద్ద నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పాలనలో గ్రామంలో ఏ మేరకు లబ్ధిచేకూరిందో వివరించే బోర్డులను కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, సర్పంచ్ తాతా రజిని, పార్టీ మండలాధ్యక్షులు రాజులపాటి రాఘవరావు, మండల సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, నాయకులు తాతా రాంబాబు, కైల రమేష్, రాజేష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

యలమర్రు(పెదపారుపూడి): మండలంలోని యలమర్రు సచివాలయంలో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ గోగం సురేష్, ఈవోపీఆర్డీ బి.శ్రీనివాసరావు, వెలుగు ఏపీఎం వసంతరావు, పామర్రు మార్కెట్ యార్డు డైరెక్టర్ గోళ్ళ వెంకటేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ గోళ్ళ సోమేశ్వరరావు, ఎన్.శ్యామల, కంభం డేవిడ్, కాటూరి అశోక్, రంగారావు, పాల్గొన్నారు.

రూ.16.55 కోట్లతో అభివృద్ధి పనులు

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలంలోని అరిపిరాల సచివాలయం వద్ద 'ఏపీకి జగనన్న ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పెయ్యల ఆదాం మాట్లాడుతూ గ్రామంలోని 4,810 మంది లబ్ధిదారులకు వివిధ పథకాల రూపంలో రూ.11 కోట్ల 67 లక్షలు, అభివృద్ధి పనులకు రూ.4 కోట్ల 88 లక్షలు, మొత్తం రూ.16 కోట్ల 55 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.భవన్నారాయణ, ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు, ఎంపీటీసీ గోవాడ నిర్మల, సర్పంచ్ గోవాడ వసుంధర, రామాపురం సర్పంచ్ మేడేపల్లి ప్రసాద్, సచివాలయ కన్వీనర్ కాజా రంగారావు, తుమ్మలపల్లి మాజీ సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పామర్రు సచివాలయం-4 వద్ద బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్



పర్నాస గ్రామంలో కరపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ గద్దే

కార్మికులకు అండగా జగన్ ప్రభుత్వం

ఎమ్మెల్యే కొడాలి నాని



లెటర్‌హెడ్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్ని శాఖల కార్మికులకు అండగా ఉంటారని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. రాజేంద్రనగర్ లోని ఆయన నివాసంలో మంగళవారం వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ నూతన కార్యవర్గ లెటర్‌హెడ్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, బాబ్జీ యువసేన కార్మికుల సమస్యలపై సుదీర్ఘ పోరాటం చేసి వాటిని పరిష్కరించుకున్నారన్నారు. ఇప్పటి వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో కొనసాగిన కార్మికులు, వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్‌లో చేరడం అభినందనీయం అన్నారు. నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షుడిగా అద్దేపల్లి పురుషోత్తం, అధ్యక్షుడు గుల్లపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి ధనాల రేణుక ఫణీంద్ర, కార్యవర్గ సభ్యులు వి.ఆనంద్, కస్తూరి, కిరణ్, దుర్గారావు, ఎం.రాజేష్, ఆర్.శేషవర్ధన్, జి.ఆంజనేయులు, ఆర్.అంకాలు, జి. నారాయణ, బి.పార్వతిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి చింతల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

- జగనన్న సురక్ష విజయోత్సవ సభ
- జిల్లాలో 5వ స్థానంలో కైకలూరు నియోజకవర్గం



వైద్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ అడవి కృష్ణ అధ్యక్షతన స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జగనన్న సురక్ష విజయోత్సవ ఆత్మీయ అభినందన సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జిల్లాలో నియోజకవర్గం 5వ స్థానం, నియోజకవర్గం పరిధిలో కైకలూరు మండలం 12000 ఓపీలు చూసి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ మాట్లాడుతూ కై కలూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుటుందన్నారు. వైద్య సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వైద్యులు శంకర్, అన్నపూర్ణ, వైద్య సిబ్బందిని సన్మానించి, జ్ఞాపికలు అందించారు. వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచులు దానం మేరీ నవరత్న కుమారి, ఉలిసి వసంత కుమార్, ఉప్పలపాటి నాగమణి, జయమంగళ కాసులు, తలారి మణిమ్మ, గరికముక్కు మరియమ్మ, అల్లూరి మంగారావు, నున్న రాంబాబు, కొయ్యే గంగయ్య, ఘంటసాల శేషారావు, ఎంపీటీసీ మూడేడ్ల శశికళ, బోడిచర్ల స్వాతి, పట్టపు బాలమ్మ, పండు గాంధీ ప్రసాద్, నల్లగచ్చు బాబులు, పల్లెవాడ పీఏసీఎస్ అధ్యక్షుడు గంగుల అశోక్, మండల కో ఆప్షన్ సభ్యులు సోమల శ్యామ్ సుందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ



వాహనాన్ని లబ్ధిదారునికి అందిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, చిత్రంలో ఎమ్మెల్సీ జయమంగళ

కై కలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మత్స్యకార కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా కై కలూరు మత్స్యశాఖ కార్యాలయం వద్ద ఆక్వా రైతులతో సమావేశం మంగళవారం నిర్వహించారు. ముందుగా కలిదిండి మండలానికి చెందిన ఆక్వాహబ్ ఆపరేటర్ హబీబుల్లాఖాన్‌కు రూ.23 లక్షల విలువ కలిగిన నాలుగు చక్రాల వాహనాన్ని అందించారు. ఈ వాహనానికి మత్స్యశాఖ రూ.8 లక్షలు సబ్సిడీ అందిస్తోంది. వాహనదారునికి నమూనా తాళాంను ఎమ్మెల్యే అందించారు. డీఎన్నార్ మాట్లాడుతూ మత్స్యకారులు, యువతకు ఉపాధి కల్పన కోసం 40 శాతం బీసీలు, 60 శాతం ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీపై వివిధ పథకాలను మత్స్యశాఖ అందిస్తోందన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ మత్స్య ఉత్పత్తులలో కొల్లేరు ప్రాంతం అగ్రగామిగా ఉందన్నారు. మత్స్యశాఖ సహాయ సంచాలకులు షేక్ చాన్ భాషా మాట్లాడుతూ నియోజకవర్గంలో 75.304 ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతోందన్నారు. 70 ఫిషరమెన్ సొసైటీలకు చెందిన 5911 మంది సభ్యులు ఉన్నారన్నారు. నియోజకవర్గంలో 16 ఐస్ ఫ్యాక్టరీలు, 3 ప్రాసెసింగ్ ప్లాంట్లు, మేతల తయారీ కంపెనీలు 4 ఉన్నాయన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి మహమ్మద్ జహీర్, పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, బూరుబోయిన మోహనరావు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి భవిత, దండే రవి, ఆక్వా రైతులు, ఫిషరీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుపై దృష్టి సారించాలి

ఈఆర్‌వో బాబు



రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్‌వోలతో మాట్లాడుతున్న ఈఆర్‌వో బాబు

పామర్రు: నూతన ఓటర్ల నమోదుపై అందరూ దృష్టి సారించాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ డెప్యూటీ డైరెక్టర్ పామర్రు నియోజకవర్గ ఎన్నికల అధికారి షాహిద్ బాబు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని పార్టీ నాయకులు నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఎల్‌వోలతో మంగళవా రం ఓటర్లజాబితా సవరణ–2024 అంశంపై సమా వేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తప్పు లు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని కోరారు. అర్హత గల ప్రతి ఒక్కరినీ నూతన ఓటర్‌గా నమోదు చేసేందుకు బీఎల్‌వోలు శ్రద్ధ చూపాలన్నారు. సమగ్రంగా పరిశీలన అనంతరమే మృతి చెందిన వారి ఓట్లు తొలగించాలని అన్నారు. క్లెయిమ్స్‌ను తక్షణమే క్లియర్ చేయాలని ఆదేశించారు. పెండింగ్ క్లెమ్స్‌ను పరిష్కరించాలని అన్నారు. ఓటర్ ఐడి కార్డుల్లో సవరణ ఉంటే వెంటనే చేయించుకునే విధంగా ఓటర్లకు అవగాహన కల్పించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, అభ్యంతరాలు ఓటర్ల జాబితాలో లోపాలపై రాజకీయ పార్టీ నేతలు ఇచ్చిన సలహాలు సూచనలు పరిగణనలోకి తీసుకుని పరిష్కరిస్తామని తెలిపారు. జనవరి 5వతేదీనాటికి ఓటర్ల తుది జాబితా విడుదల కానున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు వీవీ భరత్‌రెడ్డి, రాజ్యలక్ష్మి, నాగభూషణం, సత్యనారాయ ణ, ఎన్నికల డీటీ జగన్మోహన్‌రావు, పార్టీల నాయకులు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, జీ లక్ష్మీదాసు, ఈ గంటేశ్వరరావు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన బీఎల్‌వోలు, సిబ్బంది రాము పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో ఆరోగ్యం మెరుగు



చిన్నారులకు ఫిజియోథెరపీ చేస్తున్న దృశ్యం

పెదపారుపూడి: స్థానిక ప్రాథమిక పాఠశాల–1లో దివ్యాంగులకు మంగళవారం ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించారు. ఫిజియోథెరపిస్టు కామరాజు ఆరుగురు చిన్నారులకు థెరపీ చేశారు. ప్రతి వారం క్రమం తప్పకుండా థెరపీ చేయిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో ఐఆర్పీలు హరిబాబు, కిషోర్ బాబు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే సంక్షేమ ఫలాలు


కోసూరులో గడప గడపకు మన ప్రభుత్వం



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

కోసూరు(మొవ్వ): ప్రజల ముంగిటకే సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే చెందుతుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. కోసూరు గ్రామంలోని మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటు వాటి పరిష్కార దిశగా అడుగులు ముందుకు వేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ..ఆయా కుటుంబాలకు సమకూరిన లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యే కై లే అనిల్ కుమార్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలతో అవినీతి రహిత పాలన ప్రజలకు అందుతుందని, సంక్షేమ ఫలాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయన్నారు. అంతర్గత రహదారులు, డ్రైన్‌లు కావాలని ఎమ్మెల్యే కైలే అనిల్ దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచ్ పెనుమూడి రమేష్, ఎంపీటీసీ డొక్కు భూలక్ష్మి, పార్టీ మండలాధ్యక్షులు రాజులపాటి రాఘవరావు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జీ సుదాప్రవీణ్, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యులు గోగినేని పెరుమాళ్ళు, వైస్ సర్పంచ్ దళపతిరావు, శివరామకృష్ణంరాజు, గ్రామ కన్వీనర్ తూముళూరి సత్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ వీరకుమారి, నాయకులు డొక్కు కృష, కుక్కల హరీష్, దగాని రజినీ, కొడాలి అమృత కుమారి, మద్దాలి సుబ్రహ్మణ్యం, విజయరామ రాజు, కొడాలి సుబ్బారావులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంట్రీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు



బీజామృతం తయారీపై అవగాహన కల్పిస్తున్న అరుణకుమారి

గుడ్లవల్లేరు: ప్రకృతి వ్యవసాయంతో రైతులకు మేలు చేకూరుతుందని ఎస్ఎఫ్ఎల్ 2 పి.అరుణకుమారి అన్నారు. మంగళవారం పెంజేంద్రలోని రైతులకు ప్రకృతి వ్యవసాయంలో భాగంగా విత్తన శుద్ధిపై ఆమె అవగాహన కల్పించారు. బీజామృతం తయారు చేసే విధానాన్ని రైతులకు ప్రయోగాత్మకంగా విశదీకరించారు. కార్యక్రమంలో సర్పంచి ఆర్.తాతబ్బాయ్, వీఏఏ సుధాకర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సీఏ కోర్సులతో ఉజ్వల భవిష్యత్



సిస్టర్ జయమ్మకు షీల్డు అందజేస్తున్న ఆడిటర్ ఎంఆర్ ప్రసాద్

గుడివాడ టౌన్: దేశంలో మారుతున్న ఆర్థిక ఎదుగుదల విధానాల కారణంగా చార్టెడ్ అక్కౌంటెంట్స్ (సీఏ) కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని సీనియర్ ఆడిటర్ ఎంఆర్ ప్రసాద్ అన్నారు. స్థానిక ఏలూరు రోడ్ లోని ఫాదర్ బియాంకి బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అక్కౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు సీఏ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఏ పూర్తి చేయడానికి కావలసిన గైడ్‌లైన్స్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా అందచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వం ఈ కోర్సులు చదివే వారికి ప్రోత్సాహాలు ఇస్తున్నందున విద్యార్థులు ఆసక్తిని పెంచుకోవాలని ఆయన సూచించారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ జి.జయమ్మను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అక్కౌంటెంట్స్ ఆఫ్ ఇండియా షీల్డుతో సత్కరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పమిడిముక్కల: హనుమంతపురం ఆర్బీకేలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ మోరంపూడి గంగరాజు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కలపాల రాంబాబు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, కార్యదర్శి పద్మ, రైతులు పాల్గొన్నారు.

పారిశ్రామిక యాత్ర ప్రారంభం

గుడివాడ టౌన్: సాంకేతిక విద్యను అభ్యసించేవారికి పారిశ్రామిక ప్రయోగాత్మక విద్య ఎంతో అవసరమని వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు అన్నారు. కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు చేపట్టిన పారిశ్రామిక యాత్రను ఆయన మంగళవారం ప్రారంభించారు. ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్లు ఎన్.ధనుంజయరావు, ఎం. నరేంద్ర, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.నవీన్ కుమార్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మత్స్యశాఖ దినోత్సవం

కై కలూరు: నేటి సమాజంలో చేపల పెంపకం ప్రధాన వనరుగా మారిందని కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టరు బి.రఘునాథరెడ్డి చెప్పారు. ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవం సందర్భంగా కాలేజీలో అవగాహన సమావేశం మంగళవారం నిర్వహించారు. రెయిన్‌బో ఫిషరీస్ ల్యాబ్ యజమాని రమణ హాజరయ్యారు. అధ్యాపకులు వి.సంధ్య, ఎం.విజయ్‌కుమార్, జాలా బాబు, ఇమ్మానియేల్, పంకజ్‌కుమార్, పాల్ దివాకర్ పాల్గొన్నారు కాలేజీ విద్యార్థులు కైకలూరు మత్స్యశాఖ కార్యాలయంలో మత్స్య దినోత్సవంలో పాల్గొన్నారు. ఫిషరీస్ ఏడీ షేక్ చాన్ భాషా విద్యార్థులకు మత్స్యశాఖ ప్రగతిని వివరించారు.

వైభవంగా అయ్యప్పల ఇరుముడి

పామర్రు: మండల దీక్ష పూర్తి చేసిన అయ్యప్ప స్వాములు మంగళవారం స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలోని అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ఇరుముడులను ధరించారు. గురుస్వాములు బొగ్గరపు సాయిబాబు, బొగ్గరపు శ్రీనివాసరావు, కొల్లా శ్రీను గురుస్వాముల ఆధ్వర్యంలో 136 మంది అయ్యప్ప స్వాములకు ఇరుముడులను కట్టారు. ఆత్మూరి రాంబాబు స్వామి, నంబూరి జగదీష్‌స్వామి, సూర్య పవన్‌కుమార్ స్వామి భక్తులు స్థానికులు పాల్గొన్నారు.